ఇందూరు నగర అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే ధన్‌పాల్, మేయర్ దండు నీతూ కిరణ్

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్, ఎమ్మెల్యే

కంఠేశ్వర్, అక్టోబర్ 8 : ఇందూరు నగర అభివృద్ధి కోసం కృషిచేస్తున్నట్లు ఆమె అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, మేయర్ నీతూకిరణ్ పేర్కొన్నారు. మంగళవారం వారు స్థానిక కార్పొరేటర్లతో కలిసి నగరంలోని 36,43వ డివిజన్లలో రూ. 20 లక్షల మున్సిపల్ నిధులతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. నాందేవ్ వాడ రావూజీ సంఘం ప్రాంతంతోపాటు సుభాషనగర్‌లో రూ. 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, కల్వర్టు, డ్రైనేజీ నిర్మాణ పనులనుప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర అభివృద్ధికి ఇంకా నిధులు రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, స్రవంతి రెడ్డి, మున్సిపల్ ఇంజినీర్లు సుదర్శన్ రెడ్డి, సుభాష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ధర్పల్లికి 132/33 కేవీ సబ్‌స్టేషన్ మంజూరు

ధర్పల్లి, అక్టోబర్ 8: మండలానికి 132/33 కేవీ సబ్‌స్టేషన్ మంజూరైనట్లుకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తే ఎలాంటి సమస్యలు తలత్తవన్నారు.ఎమ్మెల్యే సహకారంతో సబ్‌స్టేషన్‌లో ఎల్‌సీ అవసరం లేని వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ముమ్మర చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు చెలిమెల నర్సయ్య, పుప్పాల సుభాష్, సురేందర్‌గౌడ్, చెలిమెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

13న విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం

ఖలీల్‌వాడి, అక్టోబర్ 8 : జిల్లాలోని ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ తదితర కోర్సుల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ఈ నెల 13న తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ పేరిట ప్రతిభ పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా ప్రతినిధులు తెలిపారు. ఈమేరకు వారు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పురస్కారాలకు ఎంపికైన విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని న్యూఅంబేద్కర్ భవన్‌లో అవార్డులను అందజేస్తామని పేర్కొన్నారు. అర్హత ఉన్న విశ్వబ్రాహ్మణ విద్యార్థులు వివరాలకు 9391044536, 9492481288, 9963290646 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. బయోడేటాతోపాటు, ఆధార్ కార్డు, ఫొటో, సంబంధిత ధ్రువపత్రాలను వాట్సాప్‌లో ఈ నెల 11లోగా పంపించాలని కోరారు.

భక్తితోనే ముక్తి

సుభాష్‌నగర్, అక్టోబర్ 8: భక్తితోనే ముక్తి కలుగుతుందని ప్రముఖ వేద పండితుడు అరుణ్‌కుమార్ శర్మ అన్నారు. నగరశివారులోని బోర్గాం(పీ) లక్ష్మీ గణపతి ఆలయంలో మంగళవారం భక్తి కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవులు దుర్గామాత దేవి భాగవతం, దేవి శరన్నవరాత్రులు తదితర అంశాలపై గేయాలు, కవితలు, పద్యాలను చదివి వినిపించారు. అనంతరం గణపతి అశోక శర్మ, చింతల శ్రీనివాస్ గుప్తా, నరేశ్‌రావు, తొగర్ల సురేశ్, గంట్యాల ప్రసాద్ తదితరులు భక్తి కవితలను వినిపించారు. అనంతరం కవులను ఆలయ వ్యవస్థాపకుడు, కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. అనంతరం దుర్గా గణపతి ఉత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు.

జీపీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

కార్మికులకు దుస్తులు అందజేస్తున్న ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్

రెంజల్, అక్టోబర్8: మండలంలోని సాటాపూర్ గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తులను ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్ మంగళవారం పంపిణీ చేశారు. జీపీలో పని చేసే సిబ్బందికి దసరా పండుగను పురస్కరించుకొని రెండు జజల దస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పర్యవేక్షకుడు శ్రీనివాస్, కార్యదర్శి ముహిబూబ్ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

నేడు బోధన్ గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక

బోధన్, అక్టోబర్ 8: పట్టణంలోని మహాలక్ష్మీ ఆలయ కల్యాణ మండపంలో బుధవారం బోధన్ గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారులు పోశెట్టి, లోల శంకర్, ఎంబెల్లి శంకర్, అజయ్ కుమార్, బి.సాయిలు మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. 9న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అనంతరం ఓట్ల లెక్కించి ఫలితాల వెల్లడిస్తామని వారు వివరించారు. 65 మంది ఓటు వేయాల్సి ఉంటుందని, ఓటర్లకు అవగాహన కల్పించామని పేర్కొన్నారు.

రారు రారు రారు ఓయ్యాలో..

సుభాష్‌నగర్/ కంఠేశ్వర్/ మోర్తాడ్/ఆర్మూర్‌టౌన్, అక్టోబర్ 8: జిల్లాలో బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుపుకొంటున్నారు. మంగళవారం వేపకాయల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి అమ్మవారి మహిమలను గుర్తు చేసుకుంటూ పాటలు పాడారు. జిల్లా కేంద్రంలోని ఖిల్లా రఘునాథ ఆలయం ప్రాంగణంలో మహిళలు బతుకమ్మ ఆడారు.నిజామాబాద్ నగర పాలక సంస్థ కార్యలయంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించగా.. మేయర్ దండు నీతూకిరణ్, కార్పొరేటర్లు, మహిళా ఉద్యోగులు, కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పోచంపాడ్ జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి కేంద్రం వద్ద మహిళా ఉద్యోగులు బతుకమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. ఆలూర్ మండలంలోని దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించగా.. డాక్టర్ నీలిమా, పీహెచ్‌ఎన్ వల్లీ, ఆరోగ్య పర్యవేక్షకురాలు అజీమా, నలిని, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నిజామాబాద్ నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న మేయర్ నీతూకిరణ్, కార్పొరేటర్లు, సిబ్బంది

రఘునాథ చెరువు వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

పోచంపాడ్ జెన్‌కో కార్యాలయం వద్ద బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు

ఆర్మూర్‌లో బతుకమ్మ సంబరాలు

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సారంగాపూర్, అక్టోబర్ 8 : రూరల్ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో ఆలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని పాల్దా, జలాల్‌పూర్, గూపన్‌పల్లి గ్రామాల్లో నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులను మంజూరు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ గౌడ్, కొర్వ గంగాధర్, దాసరి ఒడ్డెన్న, భోజన్న, కొర్వ రాజేంద్ర ప్రసాద్ ఉన్నారు.

గూపన్‌పల్లిలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే

అన్ని గ్రామాల్లో జ్వర సర్వే చేపట్టాలి

జిల్లా మలేరియా నివారణ అధికారి తుకారాం రాథోడ్

ఇందల్వాయి, అక్టోబర్ 8: మండలంలోని అన్ని గ్రామాల్లో జ్వర సర్వే చేపట్టాలని జిల్లా మలేరియా నివారణ అధికారి తుకారాం రాథోడ్ అన్నారు. ఎవరికైనా జ్వరం ఉంటే వెంటనే వారి ఇంటి వద్దనే ఆర్డీటీ పరీక్ష చేసి వ్యాధిని నిర్ధారించాలని సూచించారు. మంగళవారం ఆయన ఇందల్వాయి పీహెచ్‌సీలో ఆశ కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. పీహెచ్‌సీ పరిధిలో డెంగ్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈనెల నుంచి ప్రతి మంగళ, శుక్రవారాలు డ్రైడే నిర్వహించాలని ఆదేశించారు. ఇంటింటికీ వెళ్లి పరిసరాల శుభ్రత, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దోమ తెరల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. డెంగ్యూ కేసు నమోదైతే వ్యాధి సోకిన వారి ఇంటి చుట్టూ 50 ఇండ్లల్లో ఫీవర్ సర్వే చేయాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ సంతోష్‌కుమార్, ఆరోగ్య విస్తరణాధికారి వై.శంకర్, ఆరోగ్యపర్యవేక్షకులు అక్బర్‌అలీ, దేవపాల, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా మలేరియా నివారణ అధికారి

ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలి

ఖలీల్‌వాడి, అక్టోబర్ 8 : 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాడవేటి వినోద్‌కుమార్, కార్యదర్శి సంతోష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు వారు మంగళవారం సచివాలయంలో సీఎం ముఖ్య సలహాదారులు నరేందర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వారి వెంట రాష్ట్ర నాయకులు వేణుగోపాల్, రవీందర్, పరమేశ్వర్, రామకృష్ణ ఉన్నారు.

నేడు బియ్యం వేలం

మోర్తాడ్, అక్టోబర్ 8: బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు బియ్యం వేలం వేయనున్నట్లు తహసీల్దార్ సత్యనారాయణ తెలిపారు. అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన 120.50 క్వింటాళ్ల బియ్యానికి వేలం వేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు వేయిరూపాయలు ధరావతు చెల్లించాలని, ఉదయం 11గంటల లోపు హాజరుకావాలని కోరారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

ఆర్మూర్‌టౌన్, అక్టోబర్8: పట్టణంలోని ఓ ప్రైవేట్ స్కూల్ ఆధ్వర్యంలో రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్మూర్ సహకారంతో అవ్వకుబువ్వ కార్యక్రమం నిర్వహించినట్లు అధ్యక్షుడు ఖాందేశ్ శ్రీనివాస్, విద్య ప్రవీణ్ పవార్ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పేద వృద్ధులకు నిత్యావసర సరుకులు అందజేశామన్నారు.



నిత్యావసర సరుకులు అందజేస్తున్న సంస్థ సభ్యులు

పండుగ సెలవుల్లో ఊళ్లకు వెళ్తున్నారా!

జాగ్రత్తలు పాటించండి: సీపీ

వినాయక్‌నగర్, అక్టోబర్ 8: దసరా పండుగ సెలవుల్లో ఊళ్లకు వెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలని సీపీ కల్మేశ్వర్ సింగేనవార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాలనీలకు వస్తువులను విక్రయించడానికి వచ్చేవారిపై నిఘా ఉంచాలని సూచించారు.రాత్రి సమయంలో అనుమానాస్పదంగా సంచరించే వారి వివరాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. శివారు ప్రాంత కాలనీల్లో తాళం వేసిన ఇండ్ల పై రెక్కీ నిర్వహించి రాత్రి సమయంలో చోరీలకు పాల్పడే వ్యక్తులతో జాగ్రతగా ఉండాలని తెలిపారు. ఒకవేళ బయటికి వెళ్తే చుట్టుపక్కల వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఊళ్లకు వెళ్లినవారు త్వరగా తిరిగి వచ్చేలా ప్రణాళిక వేసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి కాలనీలో గస్తీ దళాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తాళం వేసి ఊళ్లకు వెళ్లేవారు సమీప పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని పేర్కొన్నారు.

డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారుల వివరాలు సేకరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ గంగాధర్

మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రావణ్‌కుమార్

కోటగిరి/రెంజల్, అక్టోబర్ 8: రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారుల వివరాలను సేకరించాలని తహసీల్దార్ గంగాధర్ అన్నారు. మంగళవారం ఆయన కోటగిరి మండల పరిషత్ సమావేశపు హాల్‌లో పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లతో సమావేశం నిర్వహించి, పలు అంశాలపై అవగాహన కల్పించారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరైన వారి జాబితా ప్రకారం ఇంటింటికీ తిరిగి లబ్ధిదారుని ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నంబర్ జిరాక్స్ కాపీలను సేకరించాలని సూచించారు. రెండు రోజుల్లో సర్వే చేసి వివరాలను అందించాలన్నారు. పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తహసీల్దార్ తెలిపారు. సమావేశంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో చందర్ పాల్గొన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరై బిల్లులు పొందిన వారి వివరాలు అందజేయాలని రెంజల్ తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ జీపీ కార్యదర్శులను ఆదేశించారు. రెంజల్ మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా జిరాక్స్, పాస్ పోర్టుసైజ్ ఫొటోను దరఖాస్తుకు జత పరిచి బుధవారం సాయంత్రం లోగా అందించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్, మండల పర్యవేక్షకుడు శ్రీనివాస్, ఎంపీవో రఫియొద్దీన్, కార్యదర్శులు పాల్గొన్నారు.

ముగిసిన చెస్ టోర్నమెంట్

బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

భీమ్‌గల్, అక్టోబర్ 8: మండలంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో నిర్వహించిన చెస్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. నిజామాబాద్‌కు చెందిన మోహన్ మొదటి బహుమతి రూ.5 వేలు, రాజాగౌడ్ ద్వితీయ బహుమతి రూ.2 వేలు అందుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ షఫీ, బాబాపూర్ మాజీ ఎంపీటీసీ సుర్జిల్ మాట్లాడుతూ చెస్ పోటీలతో మెదడుకు పదును పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు ప్రణీత్, రాజు, రాజేందర్ పాల్గొన్నారు.

జిల్లాకు కొత్తగా 464 మంది టీచర్లు

ఖలీల్‌వాడి, అక్టోబర్ 8: డీఎస్సీలో అర్హత సాధించిన వారికి ఇంటర్వ్యూలు పూర్తయినట్లు జిల్లా విద్యాశాఖాధికారి దుర్గాప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 464 మంది సెలెక్ట్ అయినట్లు పేర్కొన్నారు. త్వరలో వీరు విధుల్లో చేరుతారని తెలిపారు.

నేడు బాల్కొండ ఎమ్మెల్యే పర్యటన

మోర్తాడ్, అక్టోబర్ 8: బాల్కొండ నియోజకవర్గంలోని పలు మండలాల్లో మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి బుధవారం పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు వేల్పూర్ మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు బాల్కొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, 3 గంటలకు కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో, సాయంత్రం 5గంటలకు మోర్తాడ్ మండల కేంద్రంలోని రైతువేదికలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.

కబ్జా భూమిలో సర్వే చేపట్టిన అధికారులు

రుద్రూర్, అక్టోబర్ 8: కొండాపూర్ శివారులో కబ్జాకు గురైన భూమిని సర్వే చేయాలని గ్రామస్తులు రెండురోజుల క్రితం తహసీల్దార్ కార్యాలయంలో బైఠాయించిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన అధికారులు మంగళవారం గ్రామానికి చేరుకొని సర్వే నిర్వహించారు. పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని సర్వేయర్ శ్రీనివాస్, గిర్దావర్ నజీర్ చెప్పినట్లు గ్రామస్తులు తెలిపారు.

స్వదేశీ మేళా బ్రోచర్ల ఆవిష్కరణ

వినాయక్‌నగర్, అక్టోబర్ 8: హైద్రాబాద్‌లోని పీపుల్స్ ప్లాజాలో ఈ నెల 23 నుంచి 27 వరకు నిర్వహించనున్న స్వదేశీ మేళా బ్రోచర్లను క్యాంపు కార్యాలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మంగళవారం ఆవిష్కరించారు. స్వదేశీ జాగరణ మంచ్, స్వావలంబి భారత్ అభియాన్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈ మేళా ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ రాష్ట్ర సంఘటనా మంత్రి రచ్చ శ్రీనివాస్, నాయకులు కేశవ్ సోని,ఏబీవీపీ ఇందూర్ ప్రముఖ్ రెంజర్ల నరేశ్, రాహుల్,రోషన్,నవీన్,మనీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి ఒకరి మృతి

చందూర్, సెప్టెంబర్ 8: మండల కేంద్రానికి చెందిన ఒకరు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పసుసు శ్రీనివాస్ (38) తన పంట పొలంలోకి నీరు అధికంగా చేరడంతో వాటిని తగ్గించడానికి చెరువు మూడు చింతల తూమువద్ద పూడిక మట్టిని తొలగిస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి తూములో పడి నీటమునిగి ఊపిరాడక మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా దవాఖానకు తరలించినట్లు పేర్కొన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణకుమార్ తెలిపారు.

బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగింత

రెంజల్, అక్టోబర్ 8: గతంలో పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను బాధితుడికి మంగళవారం అప్పగించినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. మండల కేంద్రానికి చెందిన పోశెట్టి సెల్‌ఫోన్ గతంలో పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడని తెలిపారు. సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో దాని ఆచూకీ తెలుసుకొని బాధితుడికి అప్పగించామని తెలిపారు. కానిస్టేబుల్ గణేశ్, సిబ్బంది ఉన్నారు.

'టౌన్ ప్లానింగ్'పై సమీక్ష

మాట్లాడుతున్న టౌన్ ప్లానింగ్ రీజనల్ డైరెక్టర్ నరసింహారెడ్డి

ఆర్మూర్‌టౌన్, అక్టోబర్8: ఆర్మూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని మంగళవారం టౌన్ ప్లానింగ్ రీజనల్ డైరెక్టర్ నరసింహారెడ్డి పరిశీలించారు. టౌన్ ప్లానింగ్ అధికాలు, సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ సత్యభామ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **13న ఆత్మీయ సమ్మేళనం:** సుభాష్‌నగర్, అక్టోబర్ 8: వ్యాసపురి కన్యకా పరమేశ్వరి చారిటబుల్ ట్రస్ట్, ఇందూరు యజ్ఞ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 13న సాయంత్రం స్థానిక నిఖిల్ సాయి హోటల్లో ఆత్మీయ సమ్మేళనం(అలయ్ బలయ్) నిర్వహించనున్నట్లు ఇందూరు యజ్ఞ సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ మూడ నాగభూషణం గుప్తా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ సిటిజన్లు, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.
- **కొనసాగుతున్న ఓపెన్ పరీక్షలు:** ఖలీల్‌వాడి, అక్టోబర్ 8: జిల్లాలో ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఎస్సెస్సీ పరీక్షకు ఒకే విద్యార్థి హాజరుకావాల్సి ఉండగా.. హాజరుకాలేదని డీఈవో దుర్గా ప్రసాద్ తెలిపారు. ఇంటర్‌లో ఏడుగురికి అందరూ హాజరైనట్లు పేర్కొన్నారు.
- **ఆహ్వాన పత్రం అందజేత-** ఆర్మూర్‌టౌన్,అక్టోబర్8: ఈనెల 12న నిర్వహించనున్న దసరా ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ జంబి హనుమాన్ దసరా ఉత్సవ కమిటీ సభ్యులు మంగళవారం ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డికి ఆహ్వానపత్రం అందజేశారు. కమిటీ చైర్మన్ రేగుల సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.
- **కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ-** ఎడపల్లి, అక్టోబర్ 8: మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ దన్వాల్ మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.
- **ఏర్గట్లలో భారీ వర్షం-** ఏర్గట్ల, అక్టోబర్ 8: మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పలుచోట్ల ఆరబెట్టిన సోయాబీన్ పంట తడిసింది.
- **సన్మానం-** రెంజల్, అక్టోబర్ 8: తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన భీరేందర్ సింగ్‌ను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్ నియామక పత్రాన్ని అందించి సన్మానించారు. కార్యక్రమంలో మండల పర్యవేక్షకుడు శ్రీనివాస్, ఏపీవో వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.
- **నియామకం -** మాక్లూర్, అక్టోబర్ 8: హైదరాబాద్‌లోని శమీర్ పేట్‌లో మంగళవారం నిర్వహించిన పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో మండలం నుంచి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా సచ్చిదానంద్, కృష్ణారావు, శ్రీనివాస్‌రెడ్డి, రచ్చ మురళి, సుజాత, ఆశారాణి ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యదర్శులుగా నాగరాజు ఎన్నికైనట్లు ఆసంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం నగేశ్‌రెడ్డి, సురేశ్ బాబు తెలిపారు.
- **పరిశుభ్రతపై దృష్టిసారించాలి-** ఏర్గట్ల, అక్టోబర్ 8: మండలలోని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ సిబ్బంది పరిశుభ్రతపై దృష్టి సారించాలని ఎంపీవో శివచరణ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు మురికి కాలువలు శుభ్రం చేయాలని, చెత్త కుప్పలను డంపింగ్ యార్డుకు తరలించాలని, వాటర్ ట్యాంకుల్లో బ్లీచింగ్ పౌడర్ కలపాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, BHOOLAXMI SUDDAPALLY R/o. H.No.1-78, Gangasamunder, Nandipet, Nizamabad I have changed name as SUDDAPALLY PRAVEENA

NTZ-334468

CHANGE OF NAME

★I, LAXMI SUDDAPALLY, I have changed my name as LASUMBAI SUDDAPALLY R/o. H.No.1-78, Gangasamunder, Nandipet Mandal, Nizamabad.

NTZ-334468

CHANGE OF NAME

★I, JAYA KUMARI.G (Old name) D/o. GATLA SATYANARAYANA Changed my name as JAYA POLKAM W/o. SURESH POLKAM R/o. Flat No. 202 "A" Block, Subhishi Gautami, Beside Cineplanet Kompally, VTC: Qutubullapur, Po: Kompally, Sub Dist: Dundigal, Gandimisamma, Dist: Medchal, Malkajgiri, T.G.

NTZ-334759

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.

NT-331785-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/- ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

GST వర్తించును

సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

దుర్గామాతకు పూజలు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, అక్టోబర్8: జిల్లాలో దేవీనవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం పలు గ్రామాల్లో చండీయాగాలు, పూజలు, అన్నదాన కార్యక్రమాలు కొనసాగాయి.

డిచ్‌పల్లి ఆర్ఎస్‌లో దుర్గామాతకు పూజలు..

ముప్కాల్‌లో బోనాలను ఊరేగిస్తున్న మహిళలు

కోటగిరి సార్వజనిక్ దుర్గామాత మండపం వద్ద సామూహిక కుంకుమార్చనలో మహిళలు

బోధన్‌లోని సరస్వతీ నగర్‌లోని నల్లపోచమ్మ ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

వడ్యాట్‌లో దుర్గాదేవి మండపం